NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ శనివారం 22 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 201 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## విద్యార్థుల బస్సు సమస్యకు పరిష్కారం
# చూపిన ఎమ్మెల్యే పోచారం

### స్వయంగా బస్సులో ప్రయాణించి విద్యార్థులను కళాశాలకు తీసుకెళ్లిన ఎమ్మెల్యే



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 21:**
దశాబ్దాలుగా బీర్కూర్ మండలంలోని రైతునగర్, అన్నారం, చించోలి, కిష్టాపూర్, బీర్కూర్, తిమ్మాపూర్ గ్రామాల విద్యార్థులు బాన్సువాడ శివారులోని ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలకు వెళ్లేందుకు ఎదుర్కొంటున్న బస్సు సమస్యకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిష్కారం చూపారు. కళాశాలకు నేరుగా బస్సు సౌకర్యం లేక విద్యార్థులు బీర్కూర్ చౌరస్తాలో దిగి మరో బస్సు ఎక్కాల్సి వచ్చేది. దీంతో కళాశాలకు సమయానికి చేరుకోలేక తరగతులకు దూరమవుతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కిష్టాపూర్ వద్ద బస్సు కోసం పెద్ద సంఖ్యలో విద్యార్థులు వేచి ఉండటాన్ని గమనించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

- మిగతా4లో








# జీవో 97 వెనక్కు తీసుకోవాల్సిందే

### లేదంటే భారీ పోరాటం తప్పదు
### సర్కారుకు పాలిటెక్నిక్ విద్యార్థుల అల్టీమేటం.. స్కిల్ వర్సిటీలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా

**ఖలీల్‌వాడి**
కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం కదం తొక్కుతున్నది. జీవో 97కు వ్యతిరేకంగా ఆందోళనలను మరిం త ఉధృతం చేస్తున్నది. పాలిటెక్నిక్ డిప్లమా కాలేజీలను, ఐటీఐలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లేదా శక్తి ఫ్రేమ్‌వర్క్ కింద విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఎఱఎవ ఢ ఝత్రీవఅఝుతీం ఈ మేరకు జీవో 97 జారీ చేసింది. అయితే, సాంకేతిక విద్యను ప్రైవేట్‌పరం చేసేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని ఉమ్మడి జిల్లాలో విద్యార్థులు పోరుబాట పట్టారు. నిజామాబాద్, నవీపేట, నందిపేట, కోటగిరి, మాక్లూర్ తదితర మండలాల్లో కొన్నిరోజులుగా ఆందోళనలు కొనసాగిస్తున్నారు. నిజామాబాద్‌లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం కూడా ధర్నా నిర్వహించారు. విలీన ప్రక్రియపై సర్కారు వెనక్కు తగ్గాల్సిందేనని, లేకపోతే భారీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం..**
పాలిటెక్నిక్ కాలేజీలను, ఐటీఐలను విలీనం చేయాలని రేవంత్ సర్కారు తీసుకున్న నిర్ణయంపై విద్యార్థులు భగ్గుమంటున్నారు. తమ భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని మండిపడుతున్నారు. డిప్లమో స్థాయి కలిగిన పాలిటెక్నిక్ కాలేజీలను సర్టిఫికెట్ స్థాయి కలిగిన ఐటీఐలను విలీనం చేయడం వల్ల తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులతో కనీసం చర్చించకుండా,

- మిగతా4లో

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### పాత నేరస్తులపై నిరంతర నిఘా.. గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు
### సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి
### రోడ్డు ప్రమాదాల నివారణకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలి



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)**
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని జోన్–xxx ఇన్‌చార్జ్ డీఐజీ, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ సూచించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన ఆయన జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా కామారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ నిర్వహణ, రికార్డులు, కేసు ఫైల్స్ తదితరాలను పరిశీలించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్న డీఐజీ సన్‌ప్రీత్ సింగ్‌కు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితి, వివిధ రకాల నేరాల నమోదు, దర్యాప్తు, కేసుల డిటెక్షన్, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ఎస్పీ సమగ్ర వివరాలను

- మిగతా3లో

# ఎస్‌హెచ్‌జీ భవనాలకు భూమి పూజా చేసిన ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి, ఆగస్టు 21( ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి మండలంలోని బ్రహ్మణపల్లి, జంగమాయిపల్లి,మాత్తమల, రుద్రారం గ్రామాలలోఎస్ హెచ్ జీ భవనాలకు శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ భూమి పూజా చేశారు.అనంతరం పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మూడు గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణానికి ఒక్కొక్కటి రూ. 10 లక్షల చొప్పున మంజూరైన నిధులతో చేపడుతున్న పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం,తాగునీటి సమస్యల పరిష్కారం,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,కొత్త రేషన్ కార్డుల జారీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ పేద మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య సహాయం అందించేందుకు తన ప్రత్యేక చొరవతో రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ ఎఫ్ ) చెక్కులు, ఎల్ ఓసీ లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా , ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యావేత్త రూపారెడ్డి హత్యకు నిరసనగా హోరెత్తిన బోధన్






**– ట్రస్మా, ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..**

**ప్రజా జ్యోతి.బోధన్ ఆగస్టు 21:** నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి రూపారెడ్డి దారుణ హత్యకు గురికావడాన్ని నిరసిస్తూ 'తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం, బోధన్ స్కూల్స్ అండ్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహాలక్ష్మి కల్యాణ మండపం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో ర్యాలీగా తరలివెళ్లారు. హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, విద్యావేత్తలకు భద్రత కల్పించాలని కోరుతూ ప్లకార్డులతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ విజయ కుమారికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్ మాట్లాడుతూ.. సమాజానికి, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలుస్తున్న విద్యావేత్తలపై ఇటువంటి దారుణ దాడులు జరగడం విద్యా రంగానికే తీరని లోటని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థను నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తున్న ఒక మహిళా కరస్పాండెంట్‌ను అత్యంత దారుణంగా హత్య చేయడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. రూపారెడ్డి హత్య కేసును ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించి వేగవంతంగా విచారించాలని, నిందితులందరికీ చట్టపరమైన కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై బెదిరింపులు, దాడులు లేదా వేధింపులు జరిగినప్పుడు తక్షణమే స్పందించేందుకు ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక పోలీస్ నోడల్ అధికారిని నియమించాలని కోరారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల భద్రతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, స్పష్టమైన భద్రతా మార్గదర్శకాలను జారీ చేయాలన్నారు. పాఠశాలల వద్ద, యాజమాన్యాలు తిరిగే ప్రాంతాల్లో పోలీస్ పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. బాధిత రూపారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన ఆర్థిక సహాయం, పూర్తి రక్షణ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల మరియు కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఉపాధ్యాయుల సంఘీభావం



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 21** విద్యార్థుల చేతిలో హత్యకు గురైన నాగార్జున కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపరెడ్డిమృతి కి నిరసనగా శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సంఘీభావం ప్రకటించారు. హత్యచేసిన విద్యార్థులను కటినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కోవోతులను ప్రదర్శన చేసి,నల్లబాడిజిలను ధరించి నిరసన వ్యక్తం చేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.మళ్లీ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరుత్తం కాకుండ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉపాధ్యబృంద డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్,ఉపాధ్యాయ బృందం పాల్గొనారు.

## అంకాపూర్ గ్రామాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి



**ఆర్మూర్,(ప్రజా జ్యోతి) ఆగస్టు 21** ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. అంకాపూర్ లో కొనసాగుతున్న డబుల్ బెడ్రూముల నిర్మాణం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే సొంత గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం పనులను త్వరితగతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.పనులను వేగవంతం చేస్తూ, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ కట్టడాలు జరిపిన వాటి పంపిణీ మాత్రం చేయకుండా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అలాగే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను మిగులు లబ్ధిదారులకు అవసరం మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ధ్వారా డబ్బులు అందజేసి పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కోరడంతో మంత్రి అధికారుల ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఆలూరు ఎమ్మార్వో కార్యాలయం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ నిధులు మంజూరు కు అనుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ గట్టుమైసమ్మ అమ్మవారి వార్షికోత్సవం.



**ప్రజా జ్యోతి.బోధన్ ఆగస్టు 21 :** బోధన్ పట్టణం బురుద్గల్లి కాలనీ లో ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకుని శ్రీ గట్టు మైసమ్మ మాత ఆలయములో శ్రీ మహేంద్ర మేదరి సంఘం, కాలనీ వాసులు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి పూజలు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధల నడుమ జరిగింది.శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో కాలనీ వాసులు,సంఘ సభ్యులు,మహిళలు,చిన్నారులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అంతకుముందు భక్తులు,మహిళలు ,చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,కుంకు మార్చనలు, మంగళహారతులు నిర్వహించారు. దేవి మాత నామ స్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా కాలనీ వాసులు పట్టణ ప్రజలందరూ ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని,వానలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతులందరూ పాడి పంటలతో వర్ధిల్లాలని,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు . తీర్థప్రసాద స్వీకరణ తర్వాత పెద్ద ఎత్తున అన్న ప్రసాద(అన్న దానము ) వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీదోళ్ళ గంగాధర్ ,సీదోళ్ళ నాగేష్ ,సీదోళ్ళ రమేష్ ,దండు సాయిలు,దండు చిన్న సాయిలు ,మల్లారం ప్రకాష్ ,మల్లారం శంకర్ ,కస్ప గంగాధర్ ,కస్ప లింగం, గుడుమల చక్రి,గుడుమలс సతీష్,సీదోళ్ళ సాయిలు,బెల్లిడిగ ప్రశాంత్ ,జొర్రిగల రవికుమార్,ఎడపల్లి సాయిలు, కమిటీ సభ్యులు,కాలనీ వాసులు ,మహిళలు , బాల బాలికలతో పాటు పలువురు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ముప్కాల్ శుక్రవారం దేవి ఆలయంలో వరలక్ష్మీ వ్రత వేడుకలు అన్న సత్రం.



**ముప్కాల్, (ప్రజాజోతి),ఆగస్టు 21** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఈ రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలోని శుక్రవారం దేవి అమ్మవారి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.అమ్మవారికి కుంకుమ పూజలు, వ్రత కథా పారాయణం నిర్వహించి, గ్రామం సుభిక్షంగా, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆయా కుల సంఘాల నాయకులు, మహిళా భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని ఫొటోగ్రాఫర్లకు లయన్స్ క్లబ్ సన్మానం.




**ముప్కాల్, ( ప్రజాజోతి ), ఆగస్టు 21** ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.ఫొటోగ్రఫీ రంగంలో వారి సేవలు ఎంతో విలువైనవని, సమాజంలో జరిగే ప్రతి సంఘటనను కెమెరాలో బంధించి చరిత్రను నిలుపుతున్నారని ఈ సందర్భంగా నిర్వాహకులు కొనియాడారు. ఫొటోగ్రాఫర్లకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సిద్ధ రమేష్, ప్రధాన కార్యదర్శి మనోహర్, కోశాధికారి గంగాధర్, సీనియర్ సభ్యులు రమేష్, రాంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 21** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన పోస్ట్ ఆఫీస్ సమీపంలో గల డ్రైనేజీ నిర్మాణం పనులను సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ శుక్రవారం రోజు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు పాలకవర్గ సభ్యుల సహాయ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్ వార్డు సభ్యులు నిమ్మల వినయ్ గౌడ్ రెబ్బ శ్రవణ్ చెలిమెల అజయ్ రాజు గ్రామస్తులు రాములు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు

## బోధన్ ఆర్డీఓ . యం విజయ కుమారి

**బోధన్ మండలం లో ని బెల్లల్ గ్రామ తర్ఫా ఇందిరమ్మ ఇండ్లు (2008) ను సందర్శించి, చారు..**






**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 21..** బోధన్ మండలంలోని బే ల్లల్ గ్రామంలో గత 2008 ఇందిరమ్మ ఇళ్లను బోధన ఆర్డిఓ మరియు తాసిల్దార్ విటల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇట్టి హౌసింగ్ బోర్డు నందు గల 186 ఇండ్ల మరమ్మత్తు కొరకు అవసరమైన కొటేషన్ ను తయారు చేసి, ప్రభుత్వ ఆదేశాల అనుసారం, మరియు గౌరవ బోధన్ మీూా. పీ. సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల అనుసారం, తగు మరమ్మత్తుల కొరకు చర్యలను చేపట్టే లా బడ్జెట్ నమూనాను రేపు గౌరవ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి కార్యక్రమం కొరకు, బోధన్ తహశీల్దార్ గారి మరియు హౌసింగ్ాజుజు గారి సమక్షం లో; ఇందిరమ్మ ఇండ్ల ను సందర్శించటం జరిగింది

# శబ్దిపూర్‌లో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ




మహిళా సంఘాల బలోపేతానికి రూ.10 లక్షల నిధులు

**కామారెడ్డి టౌన్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి మరో ముందడుగు పడింది. మహిళా సంఘ సభ్యులకు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, గ్రామ సంఘ కార్యకలాపాలు, వివిధ సామాజిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ప్రత్యేక భవనం నిర్మించేందుకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా భవనాన్ని నిర్మించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. మహిళా సంఘ భవన నిర్మాణానికి వీబీజీ రామ్‌జీ పథకం కింద రూ.10 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. నిధులు అందుబాటులోకి రావడంతో భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మహిళా సంఘాల సభ్యులు ఒకే వేదికపై సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, గ్రామ సంఘానికి సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు పేర్కొన్నారు. భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలకు ప్రత్యేక వేదిక అందుబాటులోకి రానుంది. మహిళలు తమ సమస్యలను చర్చించుకోవడంతో పాటు సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంఘాలు కీలకంగా పనిచేస్తున్న నేపథ్యంలో ప్రత్యేక భవనం ఏర్పాటు కావడం గ్రామ మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక భవనం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు, సామాజికంగా మరింత చైతన్యవంతులయ్యేందుకు మహిళా సంఘాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం అందేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా తరగతులు, గ్రామ సంఘ కార్యక్రమాలు, మహిళల అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమానికి హాజరైన కామారెడ్డి మండలం ఎంపీడీఓ హేబ్సిబ రాణి, సీసీ గంగారెడ్డి తదితరులు మహిళా సంఘాల కార్యకలాపాలపై మాట్లాడారు. మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లింగం, మహిళా సంఘ సభ్యులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, సీఏలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘ భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు కావడం, నిర్మాణ పనులకు భూమిపూజ జరగడంతో గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదిక అందుబాటులోకి రానుండటంతో భవిష్యత్తులో సంఘాల కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని గ్రామ మహిళలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాఘవాపూర్‌లో దోమల నివారణకు విస్తృతంగా మందు పిచికారీ




**కామారెడ్డి టౌన్ ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో దోమల మందుతో పాటు పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించేందుకు గడ్డి మందును పిచికారీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాలు, మురుగు కాలువల పరిసరాలు, ఖాళీ ప్రదేశాలు, నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేకంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ఇళ్ల చుట్టుపక్కల నీరు నిలిచి దోమలు వృద్ధి చెందే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దోమల నివారణతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల్ నరేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో దోమల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా గ్రామంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించి అవసరమైన చోట్ల దోమల మందు పిచికారీ చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఎక్కడైనా మురుగు నీరు నిలిచినా, చెత్త పేరుకుపోయినా వెంటనే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సూచించారు. గ్రామపంచాయతీ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని కోరారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నియంత్రణ, పచ్చిక మరియు పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ మాధవీలత, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

-మొదటిపేజీ తరువాయి

డీఐజీకి అందించారు.

**నేరాల పెరుగుదలకు కారణాలను విశ్లేషించాలి**

ఈ సందర్భంగా డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ కొన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో కొన్ని రకాల నేరాలు తగ్గుముఖం పట్టగా, మరికొన్ని నేరాల్లో పెరుగుదల కనిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నేరాలు పెరగడానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషించి, నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. నేరాలు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఫోకసింగ్ అప్రోచ్‌తో నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పాత నేరస్తుల కదలికలపై నిఘా**

నేరాల నియంత్రణలో భాగంగా పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని డీఐజీ సూచించారు. పాత నేరస్తుల నివాస ప్రాంతాలకు వెళ్లి వారి ప్రవర్తన, కదలికలపై పరిసర ప్రాంతాల ప్రజల నుంచి సమాచారం సేకరించాలని తెలిపారు. నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి పోలీసు పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సమాచారం అందించే విధంగా వారితో నిరంతరం సత్సంబంధాలు కొనసాగించాలని అధికారులకు సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రతి ప్రాంతాన్ని సంబంధిత పోలీసు అధికారులు స్వయంగా సందర్శించి ప్రమాదానికి దారితీసిన కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలను సంబంధిత శాఖల సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదకర మలుపులు, బ్లాక్ స్పాట్లను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.



**గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలో గంజాయి నిర్మూలనకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని డీఐజీ అధికారులను ఆదేశించారు. గంజాయికి బానిసైన వ్యక్తులను గుర్తించి వారికి అవసరమైన డీ-అడిక్షన్ చర్యలు చేపట్టడంతో పాటు గంజాయి సరఫరా, రవాణా వ్యవస్థకు సంబంధించిన మూలాలను గుర్తించి వాటిని ఛేదించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. యువత గంజాయి వంటి మాదక పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలను కూడా విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.

**సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన**

ప్రస్తుతం ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సైబర్ నేరాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డీఐజీ సూచించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేలా గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, వివిధ ప్రజా సమూహాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సాంకేతిక భద్రతా చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా చైతన్యపరచాలని సూచించారు.

**అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం**

గుట్కా, మట్కా, అక్రమ గేమింగ్, ఇతర జూద కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగనివ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీఐజీ స్పష్టం చేశారు. జిల్లాలో అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి వాటిపై నిరంతర నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే ఎలాంటి అక్రమ కార్యకలాపాలైనా గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యం**

ప్రజల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటును విస్తృతంగా చేపట్టాలని డీఐజీ తెలిపారు. నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడుతున్న నేపథ్యంలో ప్రజలు, వ్యాపార సంస్థల సహకారంతో మరిన్ని ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పోలీస్ స్టేషన్లలో 5ఎస్ విధానం అమలు**

పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రత, క్రమబద్ధీకరణకు 5ఎస్ విధానాన్ని అమలు చేయాలని డీఐజీ సూచించారు. కార్యాలయాల్లో రికార్డులు, కేసు ఫైల్స్‌ను క్రమపద్ధతిలో నిర్వహించాలని, సిబ్బంది విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేలా నిరంతరం ప్రోత్సహించాలని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిజాయితీగా, ధైర్యంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**డీఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీ**

అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ కామారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, కేసు ఫైల్స్ తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలపై అధికారులతో చర్చించి దర్యాప్తును వేగవంతం చేయడానికి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎస్పీ అడ్మిన్ కే. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు, బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డితో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్




**ఎల్లారెడ్డి, ఆగస్టు -21(ప్రజా జ్యోతి )** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళా నిర్వహించనునట్లు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు సభ్యులు తో కలిసి జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, 5,000 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో జాబ్ మేళాలను నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. తొలిసారిగా కామారెడ్డిలో టాటా జాబ్ మేళా నిర్వహించినప్పుడు యువత నుంచి విశేష స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మంచిర్యాల విద్యాసాగర్, గాదె తిరుపతి, గఫ్ఫార్, దశరథం, సొసైటీ వైస్ చైర్మన్ మతమల ప్రశాంత్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్, శ్యామ్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కష్టాలకు త్వరలో తెర.. బస్సు సౌకర్యం కల్పిస్తాం



**గాంధారి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిప్పారం, తిప్పారం తండా, అవుసులకుంట, సోమవారం తండా గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. రవాణా సౌకర్యం కల్పించాలని విద్యార్థులు ఇటీవల మీడియా ద్వారా తమ సమస్యలను వెల్లడించారు. గత ఏడాది వర్షాకాలంలో రవాణా సౌకర్యం లేక విద్యార్థులు ఎడ్లబండ్లపై పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితిపై వార్తలు ప్రచురితమయ్యాయి. వర్షాకాలంలో వర్షంలో తడుస్తూ కాలినడకన వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వచ్చిన కథనాల ద్వారా విషయం తెలుసుకున్న కామారెడ్డి ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ లింగమూర్తి శుక్రవారం సిబ్బందితో కలిసి తిప్పారం తండాను సందర్శించారు. గ్రామ సర్పంచ్ గంగారాంను కలిసి పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య, గ్రామానికి అవసరమైన రవాణా సౌకర్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, గ్రామస్తుల ఇబ్బందులను పరిశీలించిన లింగమూర్తి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అసిస్టెంట్ డిపో మేనేజర్ లింగమూర్తిని గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ప్రకాశ్‌రావు, గాంధారి కంట్రోలర్ ఉమాపతి, ఉపాధ్యాయుడు పెంటయ్య, రతిరాం, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంజనాద్రిలో నేడు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**నిజాంసాగర్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి శివారులోని అంజనాద్రి క్షేత్రం నేడు శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా భక్తిశ్రద్ధలతో అలరించనుంది. నేడు ఉదయం 9 గంటలకు 41 పారాయణాలతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనాలని క్షేత్రస్థాపకులు కిషోర్ కుమార్ కోరారు. కష్టమైనా ఇష్టంగా భావించి దైవభక్తితో కార్యక్రమంలో పాల్గొని శ్రీ ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# విద్యార్థుల బస్సు సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే పోచారం

-మొదటిపేజీ తరువాయి

వారి సమస్యను తెలుసుకుని వెంటనే స్పందించారు. బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడి బాన్సువాడ నుంచి కిష్టాపూర్, బీర్కూర్, తిమ్మాపూర్, బొమ్మన్‌దేవ్‌పల్లి ఎక్స్ రోడ్డు మీదుగా డిగ్రీ కళాశాలకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే కృషితో శుక్రవారం విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు ప్రారంభమైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వయంగా అదే బస్సులో ప్రయాణిస్తూ రైతునగర్, అన్నారం, చించోలి, కిష్టాపూర్, బీర్కూర్, తిమ్మాపూర్, బొమ్మన్‌దేవ్‌పల్లి ఎక్స్ రోడ్ మీదుగా కళాశాలకు చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు కళాశాలకు చేరుకునేలా, తిరిగి సాయంత్రం 4 గంటలకు కళాశాల నుంచి ఇదే మార్గంలో బాన్సువాడకు బస్సు వెళ్లేలా ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని సమయానికి కళాశాలకు చేరుకోవాలని సూచించారు. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న బస్సు సమస్యకు పరిష్కారం లభించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

